## నేటి నుంచి నీలకంఠరావుపేట దర్గా ఉరుసు



వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## తులసిరెడ్డిని కలిసి సునీత దంపతులు

వేంపల్లె, మార్చి 23, ప్రభాతవార్త ః మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి డాక్టర్ సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డిలు శనివారం వేంపల్లెలోని ఏపీసీసీ మీడియాఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డిని కలిసి పలు విషయాలపై చర్చించారు. కడప నుండి పులివెందులకు వెళ్లే క్రమంలో వేంపల్లెలోని తులసిరెడ్డిని వారు కలిశారు.



## ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశం - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

### - ఇఫ్తార్ విందులో ఆత్మీయత సహృద్భావాలు ప్రస్ఫుటమవుతాయి

రాయచోటి, మార్చి 23, ప్రభాత వార్త :

ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని 11వ వార్డు అలీమాబాద్ వీధిలోని కూబా మసీదు వద్ద కౌన్సిలర్ షబ్బీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ నెలలో జరిగే ఇఫ్తార్ విందులో ఆత్మీయత సహృద్భావాలు, ప్రస్ఫుటమవుతాయన్నారు. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృక్పదానికి ఇఫ్తార్ విందులు నిదర్శనమన్నారు. పవిత్ర ఆరాధనలకు ధార్మిక చింతనకూ, దైవశక్తికి, క్రమశిక్షణకూ దాతృత్వానికి రంజాన్ నెల అలవాలం అవుతుందన్నారు. ముస్లీం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందస్తు రంజాన్ శుభాకాంక్షల తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాష, వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, ఫయాజ్ అహ్మద్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ నిస్సార్, సుగవాసి శ్యామ్, జిఎండి ఇర్షాద్, కో ఆప్షన్ జాఫర్ అలిఖాన్, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, కలకడ మియా, మార్కెట్ కమిటి డైరెక్టర్ నవాజ్ క్రిష్, పట్టణ కార్యదర్శి యూసుఫ్ ఖాన్, ముదిరాజ్, యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కి దేవేంద్ర, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం వర్క్ షాప్ కు తరలివెళ్లిన జగన్ రాజు, అభ్యర్థులు

రాజంపేట అర్బన్ ,మార్చి 23 ప్రభాతవార్త

విజయవాడలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ వర్క్ షాప్ కు అన్నమయ్య జిల్లాలోని పార్టీ నాయకులు తరలి వెళ్లారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు సహా ఇతర అభ్యర్థులు వెళ్లారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి సుగ వాసి బాలసుబ్రమణ్యం, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాయచోటి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చెంగల్రాయుడు, రైల్వే కోడూరు ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి, మదనపల్లె అభ్యర్థి షాజహాన్ బాషా, తంబళ్లపల్లె అభ్యర్థి జై చంద్ర రెడ్డి, పుంగనూరు అభ్యర్థి చల్ల బాబు తదితరులు ఉన్నారు.



## వేగవంతంగా మెడికల్ కాలేజీ పనులు

- 75శాతం పనులు పూర్తి
- రాబోవు విద్యాసంవత్సరంలో 150 మంది విద్యార్థులు రాక
- మెడికల్ కాలేజీ పనులను పరిశీలించిన డిఎంఈ డాక్టర్ రఘునందన్



మదనపల్లెక్రైం, మార్చి 23 ప్రభాతవార్త :

మదనపల్లె మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డిఎంఈ) డాక్టర్ రఘునందన్ తెలిపారు. శనివారం మెడికల్ కళాశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ ఇప్పటికే 75శాతం పనులు పూర్తి అయిందన్నారు. సెప్టెంబర్ 1వ తేది 150 మంది మెడికల్ విద్యార్థులతో తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. జూలై చివరినాటికి కాలేజి పనులు పూర్తి చేయటం జరుగుతుందన్నారు. కళాశాల ప్రారంభంనాటికి 420 పడకలు, తరగతులు నిర్వహించటానికి రెండు బాక్స్, ఓపి రూములు, ఆపరేషన్ థియోటర్లు, విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ భవనాలు సిద్దంగా వుండాలని సిబ్బందిని ఆదేశించటం జరిగిందన్నారు. మెడికల్ కళాశాలకు కావాల్సిన పరికరాలు సిద్దంగా వున్నాయని, త్వరలోనే వాటిని తెప్పించటం జరుగుతుందన్నారు. మొదటి ఏడాది అనాటమి, బైయోకెమిస్టి, ఫిజియాలజి డిపార్టుమెంట్లుకు సంబంధించి అడ్మిషన్లు జరుగుతాయన్నారు. మొదట తాత్కలిక భవనాల్లో తరగతులు ప్రారంభిస్తామన్నారు. ఆరోగ్యవరం వద్ద నిర్మిస్తున్న నూతన భవనాలు పూర్తి అయితే, మెడికల్ కళాశాలను అక్కడికి షిఫ్ట్ చేసి, ఇక్కడ వున్న ఆస్పత్రిని మెటర్నటీ ఆస్పత్రిగా మార్పు చేయటం జరుగుతుందన్నారు. అనంతరం కళాశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మార్పులు చేయాల్సిన వాటి గురించి ఇంజనీర్సుకు సూచించారు. ఆయన వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, జనరల్ ఆస్పత్రి డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్స్ డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ బాబు, జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలి, ఎపిఎంఐడిఎస్ డిఈఈ కరీముల్లా, మెడికల్ కళాశాల సిబ్బంది వున్నారు.

### కొత్తమాధవరంలో విషాదం

## ఒకే కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య



- ఇంటిలో తల్లి కూతురు ఆత్మహత్య
- రైలు కింద పడి సుబ్బారావు ఆత్యహత్య
- రెవెన్యూ ఆదికారుల తో విసిగే ఆత్మ హత్యలు
- ఆనుమానం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ షరిఫ్

ఒంటిమిట్టమార్చి23ప్రబాతవార్త:

మండలంలోని కొత్త మాదవరంలో శనివార ం విషాదం ఆమలుకున్నది.శనివారంఒ కేకుటుంబం లోని ముగ్గరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు .సుబ్బారావు ,(47)బార్య పద్మావతి(41) కుమార్తె వినయ ı(17) కుటుంబం ఆత్మహత్య చేసుకున్నరు .పద్మావతి, వినయలు ఇంట్లోనే మృతి చేందగా, సుబ్బారావు ఒంటిమిట్ట చెరువు కట్ట వున్న దర్గా వద్ద రైలు కింద పడి ఆత్మ హత్య చేసుకున్నారు. సంఘటనా స్దలంలో సుసైడ్ నోట్ లభించింది. ఆందులోని వివరాలు ఇలావున్నయి.తనకు సర్వేనెంబం ొ2187-2లోపోలంవుందని, ఖతానె ంబర్1712పై పియం కిసాన్ డబ్బులు కూడా పడుతున్నయని , పోలంఆమ్మడానికివెళ్లగా కట్టా శ్రావణి పేరుతోరికార్డు వుందన్నారు.నా పేరు మీద వున్నరికార్డు వాళ్ళ పేరుతో ఎలా మారింది ఎప్పుడు మార్చారు వీరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదికారులు తెలిపామాన్నారు. నేను తమ్ముని పెళ్ళికి, పిల్ల ల కోసం కొంత ఆప్పు చేశాను.. పోలం ఆమ్మి ఆప్పులు తీరుస్తామని ఆనుకుంటే ఇలా ఆయంది.దీంతో మనోవేదను గురై ఎమి చేయాలో తెలియక చనిపోతున్నమని , రెవిన్యూ ఆదికారుల లంచం తీసుకోని న్యాయం చేయలేదని సూసైడ్‌నోట్‌లో పేర్కోన్నారు.రెవిన్యూ ఆదికారులు చేసిన తప్పిదానికి ఒక కుటుంబం బలి కావడంతో గ్రామంలో తీవ్ర విషాద ం ఆమలుకున్నది. సుబ్బారావు చేనేత కార్మికుడు, ఇతనికి బార్య , ఇద్దరు కుమార్తెలు వున్నరు. పెద్ద కుమార్తె హైదరాబాదులో బ్యూటీ పార్నల్ కోర్సు చేస్తున్నది. రెండవ కుమార్తె వినయ ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షలు వ్రాసింది.పెద్ద కుమార్తెఇ ంటి వద్దలేదు. హైదారాబాద్‌లో వుంది. ఇంటిలో వున్న సుబ్బారావు, బార్య పద్మావతి, కుమార్తె వినయ లు ఆత్మహత్య చేసుకున్నరు.ఇంటిలో మృతి చెందిన పద్మావతి, వినితలకు మెడపైన చిన్న గాయం వుంది, వినయ చెంపకు దెబ్బ తగిలివుంది. కానీ ఎలాంటి వస్తువులు లేవు. దేంతో ఆత్మహత్యకు చేసుకున్నది తెలియడం లేదు. గ్రామ ప్రజలు మాత్రం ఇది ఆత్మ హత్యనా హత్యనా ఆని ఆనుమానం వ్యక్తం చేస్తున్నరు.విషయం తెలియడంతో సిఐ పురుషోత్తంరాజు,యస్ఐ మదుసూదన్‌రావులు సంఘటనా స్దలానికి చేరుకుని మృత దేహాలను పరిశీలించారు.ఈ సమాచారాన్ని డిఎస్పీ షరీఫ్‌కు తెలియజేశారు. దీంతోఆయ నవచ్చి సంఘట నా స్దలాన్ని పరిశీలంచారు.ఆనంతరండాగ్‌స్వాడ్ కూ డా వచ్చి పరిశీలించింది. డాగ్ ముందుగా ఇంటిలోకి వెళ్ళి బయటికి వచ్చి ఇంటి వెనుక వెళ్ళింది,తిరిగిఇంటి లోని వెళ్ళ ంది.ఈసందర్భంగా గ్రామా ంలోని ప్రజలు ఆక్కడికి చేరుకున్నరు. ఈసందర్భంగా సర్పంచ్ ప్రతినిది చంద్ర మాట్లాడుతూ తమ గ్రామం లో ఇలాంటి సంఘటనలు ఎప్పుడు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలంసమస్య వుందనిసూసైడ్ నోటలో తెలిపారు. దీనికి కారణం ఆయిన వ్యక్తుల పై కఠన చర్యలుతీసుకోవాలని ఆయన తెలిపారు. ఒకే కుటుంబంలో ముగ్గరు చని పోవడం చా లా బాదకరమని తెలిపారు. ఈ మేరకు కేసు నమెదు చేసి మృత దేహాలను పోస్టుమర్టం కోసం కడప రిమ్స్‌కు తరలించారు.





### వాహనాల తనిఖీల్లో బయటపడ్డ రూ.4.5లక్షలు

- కారులో పరారైన గుర్తుతెలియని వ్యక్తులు
- ఆర్‌డిఓకు అప్పగించిన తనిఖీ అధికారులు

మదనపల్లెక్రైం, మార్చి 23 ప్రభాతవార్త :

అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు కారులో నుంచి రూ.4.5లక్షలు విసిరేసిన సంఘటన మదనపల్లెలో శనివారం జరిగింది. తనిఖీ అధికారుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె మున్సిపల్ డిఈ శ్రావణిని ఉన్నతాధికారులు ఎన్నికల ఫ్లైయింగ్ స్కాడ్‌గా నియమించారు. డిఈ శ్రావణి, సిబ్బందితో కలిసి మదనపల్లె పట్టణశివారులోని మొలకలదిన్నె సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. దీంతో మదనపల్లె నుంచి చిత్తూరు వైపు వెళ్లుతున్న ఓ కారులో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ఓ కవర్‌ను విసిరేసి పారిపాయోరు. గమనించిన అధికారులు కవర్‌ను తెరిచి చూడగా అందులో రూ.4.5లక్షల నగదు వుంది. దీంతో అధికారులు నగదును సీజ్ చేసి మదనపల్లె అర్‌డివో హరిప్రసాద్‌కు అప్పగించారు. ఆ నగదును ప్రభుత్వ ఖజానాకు జమచేస్తామని ఆర్‌డివో తెలిపారు. అలాగే నగదు పడేసి పారిపోయిన కారు వివరాలను సేకరించేపనిలో అధికారులు ఉన్నారు. రూ.4.5లక్షలు కారులోంచి విసిరేసిన విషయం మదనపల్లెలో కలకలం రేపింది.

## రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

- సిపిడబ్ల్యూఎస్ స్కీంలన్నీ సక్రమంగా పని చేసేలా చూడండి
- ఉపాధి పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి
- కట్టుదిట్టంగా ఎన్నికల మోడల్ కోడ్‌ను అమలు చేయాలి
- వాలంటీర్లు, కార్యదర్శులు రాజకీయ ప్రచారాల్లో పాల్గొంటే చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

రాయచోటి, మార్చి 23, ప్రభాత వార్త :

రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నుండి రానున్న వేసవిలో జిల్లాలో ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ఉపాధి హామీ పనుల కల్పన, హౌసింగ్ మ్యాన్‌డేస్, ఎన్నికల మోడల్ కోడ్ అమలు తదితర అంశాలపై ఆర్డీఓలు, ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీ, ఉపాధి హామీ, మున్సిపల్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో సిపిడబ్ల్యూఎస్, పిడబ్ల్యూఎస్, ఎంపిడబ్ల్యూఎస్ స్కీంలు, ఎన్ని ఉన్నాయి, వాటి పరిస్థితి, ఎన్ని స్కీంల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నాయి. వాటికి గల నీటి సోర్స్ లేనిచోట నీటి సరఫరాకు తీసుకున్న చర్యలు, ఎన్ని హ్యామిటేషన్‌కు నీటి సరఫరా జరుగుతోంది, ఏ గ్రామాలలో నీటి ఎద్దడి ఉంది, జిల్లాలో ఉన్న బోర్లు, హ్యాండ్ పంప్స్, వాటిలో పని చేస్తున్నవి, మరమ్మతులకు గురైనవి, రీచార్జ్, డిపెనింగ్ చేయాల్సినవి, మండలంలో మంజూరు అయిన జెజెఎం పనులు, వాటిలో పూర్తయినవి, ఆర్‌డబ్ల్యూఎస్ పథకాల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న స్కీంలు, వాటి సోర్స్ ఓహెచ్‌ఎస్‌ఆర్, డిస్ట్రిబ్యూషన్ జరుగుతున్నవి, రీపెర్‌లో ఉన్నవి, డిఫాల్ట్ గురైనవి, ఎన్నింటికి రీచార్జ్ చేయాల్సి ఉంది. అలాగే జిల్లాలోని వెలిగల్లు, ఝరికోన ప్రాజెక్టుల నీటి సామర్థ్యం ఎంత, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, ప్రాజెక్టుల ద్వారా తాగునీటికి వినియోగిస్తున్న నీటి శాతం తదితర అంశాలలో ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో సుదీర్ఘంగా చర్చించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సిపిడబ్ల్యూఎస్ స్కీములన్నీ సక్రమంగా పని చేసేలా చూడండి, ఇతర మంచినీటి పథకాలకు మరమ్మత్తులు ఉంటే వెంటనే నిర్వహించాలన్నారు. నీటి ఎద్దడి గల ఆవాసాలను గుర్తించి నీటి సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసం ఆఖరి వరకు జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా లేబర్ బడ్జెట్, సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ఆధారంగా కుటుంబాలకు, వ్యక్తిగత కూలీలకు ఉపాధి పనులను విరివిగా కల్పించాలన్నారు. ఉదయం 6 గంటలకే పనులను ప్రారంభించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించాలన్నారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న ఎన్నికల కోడ్ అంశంపై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ఇంకా ఎక్కడైనా పోస్టర్లు, బ్యానర్లు, గోడ రాతలు, లోగోలు ఉంటే తొలగించాలన్నారు. వాలంటీర్లు, కార్యదర్శులు రాజకీయ ప్రచారాలలో పాల్గొనరాదని, ఎవరైనా పాల్గొంటే చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఇప్పటి వరకు మోడల్ కోడ్ అతిక్రమణలో నేరుగా లేదా సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే సంబంధిత ఆర్ఓ లేదా జిల్లా ఎన్‌సిసి నోడల్ అధికారిని సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డ్వామా పిడి మద్దిలేటి, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఎస్‌ఇలు ప్రసన్న కుమార్, వెంకట్రామయ్య, ఇరిగేషన్ డిఇ కృష్ణమూర్తి, డిపిఓ ధనలక్ష్మి, ఆర్‌డిఓలు రంగస్వామి, మోహన్ కుమార్, హరిప్రసాద్, ఎంపిడిఓలు, ఆయా శాఖల ఇఇ, డిఇ, ఎఇలు, ఎపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.





### ప్రజలుస్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్
- జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసుల కవాతు



విజయవాడ లో జరిగిన టీడీపీ ఎన్నికల వర్క్ షాప్ లో పాల్గొన్న రాంప్రసాదరెడ్డి

### ఈనెల 29నుంచి

## మహారుద్రయోగ చండియోగం

మదనపల్లెక్రైం, మార్చి 23 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ యోగ బోగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 29నుంచి ఏప్రిల్ నెల నాల్గవ తేది వరకు చండియోగం నిర్వహిస్తున్నట్లు శనివారం ఆలయ అర్చకులు విశ్వేశ్వర ప్రసాద్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏప్రిల్ నాలుగవ తేదిన గురువారం ఉదయం 10.30గంటల నుండి 12గంటల వరకు మిథున లగ్న పుష్కరాంశంలో స్వామివార్ల విమాన గోపురంకు మహా కుంభాభిషేకం జరుగునని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని సూచించారు.

## ప్రతి పాఠశాలలో స్కౌడ్అండ్‌గైడ్‌ను నేర్పాలి

మదనపల్లెక్రైం, మార్చి 23 ప్రభాతవార్త :

పిల్లల్లో క్రమశిక్షణ, సేవాగుణాన్ని అలవర్చుకొని పెంపొందించుకోవాలన్న ఉద్దేశంతో ప్రతి పాఠశాలలో స్కౌడ్ అండ్ గైడ్స్‌ను నిర్వహించాలన్న సంకల్పంతో జిఆర్‌టిస్కూల్ నుంచి నేడు ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. వివిధ మండలాల నుంచి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ హాజరు కావాల్సిందిగాఅసోసియేట్‌జిల్లాసెక్రటరీ చంద్రశేఖర్, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీకర్, భాస్కర్‌రెడ్డి, అసోసియేట్ జాయింట్‌సెక్రటరీ తెలిపారు.

## భవన కార్మికుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, మార్చి 23 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె రోడ్డులోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పొంతల చెరువులో భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. పుంగనూరురోడ్డులోని అగ్గిపెట్టల ఫ్యాక్టరీ సమీపంలో కాపురం ఉన్న నరసింహులు కుమారుడు కొండయ్య(37) భవన కార్మికునిగా పనిచేసి జీవించేవాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారం రోజులు క్రితం ఇంటినుంచి మళ్లీ వస్తానని చెప్పి వెళ్ళిన కొండయ్య పంతల చెరువులో శవమై కనిపించాడు. గుర్తించిన స్థానికులు పోలీసులుకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. వెంటనే చెరువుద్దకు పోలీసులు చేరుకొని స్థానికుల సాయంతో ప్రభుత్వాస్పుతిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆలయంలో చోరీ



రామసముద్రం, మార్చి 23 ప్రభాతవార్త :

మండలంలోని మాలేనత్తం పంచాయితీ సిగంవారిపల్లెలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి నగలు అపహరణకు గురయ్యాయి. సిగంవారిపల్లె గ్రామంలో వెంకటేశ్వరస్వామి పురాతన ఆలయంలో 75గ్రాముల బంగారు, వెండి వెయ్యి గ్రాములు ఆలయంలో చోరీ జరిగినట్లు తెలిసింది. దీనిపై ఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కిటకిటలాడిన శనిత్రయోదశి



రామసముద్రం, మార్చి 23 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో వెలసిన శనేశ్వర స్వామికి ప్రీతిమైన శనివారం రోజు ఉదయం స్వామివారికి అభిషేకాలు,పంచామృతాభిషేకాలుఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పలురకాల పుష్పాలతో అలంకరణ చేశారు. ఈ పూజల్లో భక్తులతో పాటు మాజీ టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌గౌడ్, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.

## పార్వతి సమేత బ్రహ్మోత్సవాలు

రామసముద్రం, మార్చి 23 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని మూగవాడి పంచాయితీలోని ఎర్రపల్లెలో వెలసిన శ్రీప్రసన్న పార్వతి సమేత స్వామని వారి బ్రహ్మోత్సవాలు అతి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారికి బలిహారం, అభిషేకం, కళ్యాణోత్సవం వంటి సేవలు నిర్వహించి ఉట్లోత్సవం, అన్నదానం ఘనంగా నిర్వహిస్తున్నారు. కావున భక్తాదులు అందరూ విచ్చేసి ప్రతి ఒక్కరూ తీర్థప్రసాదాలు తీసుకోవాల్సిందిగా ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

## క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

రామసముద్రం, మార్చి 23 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్యశాఖ అధికారిణి లీలా ఆధ్వర్యంలో వైద్యశాఖ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ నుంచి చెక్‌పోస్టు వరకు క్షయవ్యాధి నిర్మూళనలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. శనివారం ప్రపంచ క్షయవ్యాధి దే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోన డాక్టర్ లీలా, ప్రత్యూషన్,ఎన్ఎంలు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి నీలకంఠరావుపేట దర్గా ఉరుసు

రామాపురం, మార్చి 23, ప్రభాతవార్త:



మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ సమీపంలోని శ్రీసాయి నగర్‌లో వెలసిన సమర్థ సద్గురు దర్గా స్వామీజీ వారి ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ సద్గురు హజరత్ దర్బార్ అలీషావలీ, రహమతుల్లా, అలైబాబా శ్రీ జలీల్ మస్తాన్ వలీ బాబా గార్ల ఉరుసు ఉత్సవాలు 24 ఆదివారం నుంచి మంగళవారం వరకు 3 రోజుల పాటు ఉరుసు ఉత్సవాలు జరుగుతాయని దర్గా స్వామీజీ భక్తులు సత్యం స్వామి తెలిపారు. ఈ ఉరుసు ఆదివారం గంధమహోత్సవం, సోమవారం జెండా మెరమణి ఉరుసు, మంగళవారం తహలీల్ ప్రసాదం ఇవ్వడం జరుగుతుందన్నారు. సోమవారం రాత్రి 10 గంటలకు హిందూ మహమ్మదీయ సోదర సహకారంతో బ్రహ్మాండమైన వాయిద్యాలతో గొప్ప ఖవ్వాలీ పోటీ జరుగుతుందన్నారు. ఈ ఉరుసు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యలుగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు రామాపురం ఎస్సై లక్ష్మీప్రసాద్ చేశారన్నారు.

# కాంగ్రెస్ 5 న్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### - ఆడిటర్ మన్సూర్ అలీఖాన్‌కు ఘన సన్మానం



రాయచోటి గ్రామీణ, మార్చి 23, ప్రభాతవార్త: సమాన వాటా న్యాయం, రైతు న్యాయం, శ్రామిక న్యాయం, యువ న్యాయం, నారీ న్యాయం ఈ ఐదు నాయాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరూ కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డీసీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకాష్ అన్నారు. పట్టణానికి చెందిన డీసీసీ మైనార్టీ ఛైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీఖాన్‌కు కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా పీసీసీ చీఫ్ వైఎస్.షర్మిలారెడ్డి నియమించిన సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు శాలువా కప్పి మెడలో పూలహారం వేసి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు రఫీక్, జిల్లా ఉపాధ్యక్షుడు దర్బార్, జిల్లా మైనార్టీ సెక్రటరీ యహియా బాషా, మీడియా ఛైర్మన్ నరేష్, మండల ప్రెసిడెంట్ అఫీజుల్లా, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే రాజకీయంపై అవగాహన అవసరం..

### - మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో శ్రీ సాయి వికాస్ కరస్పాండెంట్ రెడ్డయ్య



చిట్వేలి, మార్చి 23, ప్రభాతవార్త: అత్యున్నత దేశ నిర్మాణం కోసం విద్యార్థి దశ నుంచే రాజకీయ అంశాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరమని శ్రీ సాయి వికాస్ హైస్కూలు కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య అన్నారు. శనివారం తమ పాఠశాలలో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 7వ తరగతి విద్యార్థులె పాలక, ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులుగా రాజకీయ, సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ప్రశ్నలు అడిగే తీరు, సమాధానాలుచెప్పే ధోరణి అందరినీ ఆశ్చర్యపరిచాయి. నేటి బాలలే రేపటి నాయకులు కావునా విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇట్టి కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రధానోపాధ్యాయులు షాజీ భాస్కర్ అన్నారు. బోధనా సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం..



కడప కార్పొరేషన్, మార్చి 23, ప్రభాతవార్త: వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి బేడ బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి 15 సూత్రాల జిల్లా మెంబర్ సీహెచ్ సునీల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో శనివారం కడప డిప్యూటీ సీఎం కార్యాలయంలో కడప నగర అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ నగర అధ్యక్షులు ఎన్.విజయ్‌కిశోర్, నగర మహిళా అధ్యక్షులు టీపీ, వెంకట సుబ్బమ్మలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. . ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ టీయూసీ కడప నగర అధ్యక్షులు, ఎ1 అంబులెన్స్ నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్‌కుమార్, కార్పొరేటర్ కె.బాబు, వైసీపీ బీసీ నాయకులు, పసుపులేటి మనోజ్‌కుమార్, పాస్టర్లు వినోద్ జాన్, బాబూరావు, రాముడు, ఆంజనేయులు, రాముడు, సల్లప్ప, శేఖర్, మంతయ్య పాల్గొన్నారు.

## కష్టానికి తగ్గ ప్రతిఫలం వైసీపీతోనే సాధ్యం



కడప కార్పొరేషన్, మార్చి 23, ప్రభాతవార్త: పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని వైసీపీ నాయకులు పల్లెకొండు సంపత్, చైత్యలు అన్నారు.శనివారం కడప నగరంలో వైసీపీ నాయకులు పల్లెకొండుసంతప్, చైత్యల్యల ఆధ్వర్యంలో వైసీపీ నగర అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, నగర మహిళా అధ్యక్షులు తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, ఉపాధ్యక్షులు కోలా కొండయ్యలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరిని కలుపుకొని పోయే తత్వం కలిగి ఉన్న సుబ్బారెడ్డి వెంకట సుబ్బమ్మ, కొండయ్య మంచి వ్యక్తిత్వం ఉన్న వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ వినోద్, సేవాదల్ జిల్లా అధ్యక్షులు సమరనాథ్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జాషువా, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సాయిదత్త, కోఆప్షన్ మెంబర్ జహీర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె మండలానికి ఇద్దరు కార్యదర్శులు

తంబళ్లపల్లె, మార్చి 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో గత కొంత కాలంగా పలు పంచాయతీలకు కార్యదర్శులు లేక అభివృద్ధి పనులు ఇన్‌ఛార్జిలతో కొనసాగిస్తున్నారు. ఈ కోవలో తంబళ్లపల్లె మండలానికి ఇరువురు కార్యదర్శులు కడప జిల్లా నుంచి బదిలీపై వచ్చినట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. తంబళ్లపల్లె పంచాయతీకి సుబ్రమణ్యం, కోసువారిపల్లె పంచాయతీకి మద్దిలేటిరెడ్డిలు శనివారం బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శుల రాకతో సంబంధిత సర్పంచులు నీలూఫర్, విజయలక్ష్మీ, మండల ఉపాధ్యక్షులు కోటిరెడ్డి, కరీంతో పాటు కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, సచివాలయ సంఘం అధ్యక్షుడు నరసింహులు, సచివాలయ సిబ్బంది వారిని స్వాగతించారు. నూతన కార్యదర్శులు మాట్లాడుతూ తమ పంచాయతీల అభివృద్ధి కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, సచివాలయ సిబ్బంది సహకారంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్‌కు దరఖాస్తు చేసుకోండి

తంబళ్లపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 10వ తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరడానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ లేదా సంబంధిత విద్యాశాఖాధికారి త్యాగరాజులు సంప్రదించాలన్నారు. ఇంటర్ ప్రవేశాలకు పదో తరగతి మెరిట్‌తో పాటు రిజర్వేషన్ ప్రకారం ఎంపికలు జరుగుతాయన్నారు. సంబంధిత పదో తరగతి విద్యార్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్ తెలిపారు.

## ఎన్నికల నియమ నిబంధనలు తప్పక పాటించండి

### - ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర

తంబళ్లపల్లె, మార్చి 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల అధికారులునియమనిబంధనలు తప్పక పాటించాలని ఎన్నికల రిటర్నింగ్అధికారిరాఘవేంద్రసూచించారు.శనివారం తహసీలాద్రు కార్యాలయంలో ఎన్నికల అధికారులతో ఆయన ఎన్నికల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సమీక్షలో తహసీల్దారు బ్రహ్మయ్య, పార్లమెంటరీ అబ్జర్వర్ దుర్గ, అకౌంటింగ్ టీం స్వర్ణలత, రఘునాథ్‌రెడ్డి, బాలకృష్ణ నాయక్, ఈశ్వర్, ఏఈవో ప్రవీణ్‌కుమార్, ఎన్నికల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్

### - భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నివాళి

రాయచోటి గ్రామీణ, మార్చి 23, ప్రభాతవార్త: అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



## కర్నూలు వాసి ప్రొద్దుటూరులో ఆత్మహత్య



ప్రొద్దుటూరు క్రైం, మార్చి 23, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణంలోని ఓ లాడ్జీలో కర్నూలుకు చెందిన ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్నారు. గత కొద్ది రోజులు క్రితం ఎంఈవో ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేయడంతో మనస్తాపానికి గురైన ఉపాధ్యాయుడు రెండు రోజుల క్రితం ప్రొద్దుటూరుకు వచ్చాడు. నగరంలోని ఓ లాడ్జీలో గదిని అద్దెకు తీసుకొని చేతికి ఉన్న నరాలను కోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయుడు రాజశేఖర్ శర్మ కనిపించడం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏఐఎస్ఎఫ్‌చే భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

మదనపల్లె, మార్చి 23 ప్రభాతవార్త :

స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్ వర్ధంతిని శనివారం అచల భారత విద్యార్థి సమాఖ్య నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఓ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భరత్‌సింగ్ రాజు గురు సుకదేవ్‌లకు సంతాపం తెలిపారు, ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమయోధులు, ప్రఖ్యాత ఉద్యమ కారుడు ఢిల్లీ వీధుల్లో ఎర్రకాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచి విప్లవం వర్ధిల్లాలని తెలిపిన మహానేత అన్నారు. భగత్‌సింగ్ విద్యార్థులకు, యువకులకు స్పూర్తిదాయక ఉద్యమ కారకునిగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జశ్వంత్, సర్దార్, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్‌చే భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

మదనపల్లె, మార్చి 23 ప్రభాతవార్త :

స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్ వర్ధంతిని శనివారం అచల భారత విద్యార్థి సమాఖ్య నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఓ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భరత్‌సింగ్ రాజు గురు సుకదేవ్‌లకు సంతాపం తెలిపారు, ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జశ్వంత్, సర్దార్, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్‌క్లినిక్స్ పురోగతిని సమీక్షించడానికి ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లతో సమావేశం

కడప లీగల్, మార్చి 23, ప్రభాతవార్త: కడప జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవా సదన్ నందు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ పురోగతిని సమీక్షించడానికి ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లతో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు, పారా లీగల్ వాలంటీర్లు విధి విధానాలు, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం గురించి వివరించారు. నల్సా పథకం తదితర వాటిని విపులీకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 93వ వర్ధంతి విద్యార్థి సంఘాలు ఘన నివాళి

కడప ఎడ్యుకేషన్, మార్చి 23, ప్రభాతవార్త: బ్రిటీష్ పరాయి పాలన నుంచి భారతదేశంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం చిరు ప్రాయంలో 23 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్‌సింగ్ నేటి విద్యార్థి యువజనులకు ఆదర్శ ప్రాయమని రాయలసీమ విద్యార్థి యువజన సంఘంరాష్ట్రకార్యదర్శి కన్నెలూరు శంకర్ తెలిపారు.

## ప్రజాగళం సమావేశంలో అన్నమయ్య జిల్లా టీడీపీ నేతలు

రాయచోటి గ్రామీణ, మార్చి 23, ప్రభాతవార్త: తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అమరావతి ఏ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం జరిగిన ప్రజాగళం తెలుగుదేశం పార్టీ ఎన్నికల వ్యూహం అభ్యర్థుల వర్క్‌షాప్‌లో రాయచోటి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు టీడీపీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం, అన్నమయ్య జిల్లా తెదేపా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డిలు హాజరయ్యారు.

## రెవెన్యూ ఆదికారుల పైన చర్యలు తీసుకోవాలి: మండ ల టిడిపి నాయకులు

ఒంటిమిట్టమార్చి23ప్రభాతవార్త: మండలంలోని కొత్తమాదవరంలోని చేనేతకార్మికుడు పాల సుబ్బారావు, ఆయన బార్య, కుమార్తె ఆత్మహత్యకు పాల్పడడం చాలా బాదాకరమని మండల టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం వారు మాట్లడుతూ వారి పేరుతో వున్న మూడు ఎకరాల భూమిని ఒంటిమిట్ట రెవెన్యూ ఆదికారులు ఆన్‌లైన్‌లో ఇతరుల పేరుతో మార్చారని అప్పుల బాదతో సదరు భూమిని ఆమ్ము కోవాలని ప్రయతిస్తే కుదరలేదని దానితో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సూసైడ్ నోట్ రాసినట్లు తెలిసిందని వారు తెలిపారు. .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడుగజ్జల నరసింహారెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు యస్‌విరమణ,చేనేతనాయకులుఆలూరి వెంకటసుబ్బయ్య,నామాలవెంకటయ్య,కిరణ్‌స్వామి,ఆంజినేయరెడ్డి,నామాల తదితరులుపాల్గొన్నారు.

# ప్రజలుస్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్- జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసుల కవాతు



ప్రొద్దుటూరు క్రైం, మార్చి 23, ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు ననిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించారని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాలు పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు. వి.ఎన్‌పల్లె, పెండ్లిమర్రి మండలంలో తదితర గ్రామాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్, టుటౌన్ సీఐ అబ్దుల్ కరీం, సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణంలోని రాజీవ్ సర్కిల్, శివాలయం మీదుగా సెంట్రల్ రిజర్వు పోలీసు ఫోర్స్ కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## లీగల్ ఎయిడ్‌క్లినిక్స్ పురోగతిని సమీక్షించడానికి ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లతో సమావేశం

కడప లీగల్, మార్చి 23, ప్రభాతవార్త: కడప జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవా సదన్ నందు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ పురోగతిని సమీక్షించడానికి ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లతో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు, పారా లీగల్ వాలంటీర్లు విధి విధానాలు, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం గురించి వివరించారు. నల్సా పథకం తదితర వాటిని విపులీకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా విద్యార్థి సంఘాలు ఘన నివాళి

కడప ఎడ్యుకేషన్, మార్చి 23, ప్రభాతవార్త: బ్రిటీష్ పరాయి పాలన నుంచి భారతదేశంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం చిరు ప్రాయంలో 23 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్‌సింగ్ నేటి విద్యార్థి యువజనులకు ఆదర్శ ప్రాయమని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ తెలిపారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం కడప నగరంలోని ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో రాష్ట్ర హక్కుల కోసమే పోరాడతామని పిలుపునిచ్చారు. యువతకు ఆయన ఆదర్శప్రాయుడని ఆయన సేవలను కొనియాడారుపీఎస్‌యూరాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలుసైతంలెక్కచేయకుండాబ్రిటీష్ వారిపై పోరాటం చేసిన షాహిద్ భగత్‌సిఆంగ్ అని కొనయాడారు.

## చెక్‌పోస్టులో పటిష్టంగా తనిఖీలు చేయండి :ఆర్డీఓ హరిప్రసాద్



మదనపల్లె, మార్చి 23 ప్రభాతవార్త :

రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీ పటిష్టంగా నిర్వహించాలని ఆర్డీఓ హరిప్రసాద్ తెలిపారు. శనివారం కర్నాటక సరిహద్దు ప్రాంతంలోని చీకలుబైలు చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వాహనాల్లో మద్యం, నగదు, ఇతరవస్తువులు ఎవైనా ఎన్నికల నిర్వహణకు తరలిస్తుంటే వాటిని అక్కడిక్కడే సీజ్ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. చెక్‌పోస్టుల తనిఖీల నిర్వహన సక్రమంగా ఉంటే అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టవచ్చునన్నారు. ఎన్నికల కోడ్ నియమావళిని ప్రతిశాఖ అధికారి విధిగా పాటించాలన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే వేటు తప్పదన్నారు. ఎన్నికలు కోడ్ ముగిసేవరకు అమలులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ రమాదేవి, ఇతర పోలీస్‌శాఖ అధికారులు, చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతో ఉజ్వల భవిష్యత్తు

### ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి

మదనపల్లె, మార్చి 23 ప్రభాతవార్త :



సాంకేతిక విద్యను ఉపయోగించుకొని ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి ముందుకెళ్ళాలని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. కళాశాలలో రెండవ రోజు శనివారం జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియమ్ 2కె-24ను నిర్వహించారు. విద్యార్థులు వివిద రకాల స్టాల్స్ తినుబండారాలను అందుబాటులోఉంచారు.మెకానికల్‌సివిల్ ఇంజనీరింగ్, హార్టిఫిసియల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో పేపర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈసందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ టెక్నాలజీని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే కొత్త కొత్త ప్రాజెక్టులను తయారు చేయాలని వివరించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఫుడ్‌స్టాల్స్, పేపర్ ప్రెజెంటేషన్‌కు విశేష స్పందన లభించింది.

# సార్వత్రిక ఎన్నికల్లో గెలిపొంది రండి

### అభ్యర్థులకు చంద్రబాబు సూచనలు



మదనపల్లె, మార్చి 23 ప్రభాతవార్త :

మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బిజెపి, టిడిపి ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి గెలిపొంది రావాలంటూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అభ్యర్థులకు సూచనలు ఇచ్చారు. శనివారం అమరావతి పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో అభ్యర్థులకు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాగళం తెలుగుదేశం పార్టీ ఎన్నికల వ్యూహం అభ్యర్థులకఉ వర్క్‌షాపులో ఎన్నికల్లో గెలుపొందేందుకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. తంబళ్ళపల్లె ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరపల్లె జయచంద్రారెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషాలు ఈవర్క్‌షాపులో పాల్గొని గెలుపుకు సంబంధించి అధినేత ఇచ్చిన సూచనలను ఆలకించారు. వీరితో పాటు రాజంపేట పార్లమెంటు నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం, అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, తంబళ్లపల్లె టిడిపి నాయకులు పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్‌రెడ్డి వర్క్‌షాపులో పాల్గొన్నారు.

# గంజాయికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, మార్చి 23 ప్రభాతవార్త :

గంజాయికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని తెలుగుదేశం పార్టీ రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విభజన తరువాత ఏపి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే ప్రయత్నం గతంలో టిడిపి ప్రభుత్వం చేస్తే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెట్టి ఏఒక్క రాజదానిని కూడా ప్రకటించలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును సైతం నిర్మించలేక చేతులు ఎత్తేశారన్నారు. ఎర్రచందనం, గంజాయి రవాణాకు వైకాపా నాయకులు పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. ఇటీవల వైజాగ్‌లో రూ.50వేల కోట్లు విలువ చేసే 25వేల కిలోల గంజాయిని టాస్క్‌పోర్సు పోలీసులు పట్టుకొన్న విషయం తెలిసిందేన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి వైసిపి నాయకులు అక్రమ రవాణాలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయి వ్యాపార వేత్తగా విజయసాయిరెడ్డి ఎదిగారన్నారు. అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతు న్నాయన్నారు. ఈకార్యక్రమంలో అన్వర్ బాషా, నవీన్, రెడ్డప్ప, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



